**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 25 మార్చి, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం: ఒంగోలు డెయిరీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

ఒంగోలు సహకార డెయిరీలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు 2012 నుండి వారికి చెల్లించాల్సిన గ్రాడ్యూటీ, ఇతర రిటైర్‌మెంటు బకాయిలను ఇప్పటి వరకు చెల్లించలేదు. 56 మందికిగానూ ఇప్పటికే 10 మంది మరణించారు. ప్రస్తుతం పనిచేస్తున్న 67 మంది ఉద్యోగులకు గత 9 నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు. గత 30 నెలలుగా రికవరీ చేసిన పిఎఫ్ డబ్బులు కూడా పిఎఫ్‌కు జమచేయలేదు. ఉద్యోగులనుండి వసూలు చేసిన ఎల్ఐసి ప్రీమియం సొమ్ము సైతం ఎల్ఐసికి జమచేయలేదు. దీనివలన ఉద్యోగుల పాలసీలు లాప్స్ అవుతున్నాయి. కొ–ఆపరేటివ్ బకాయిలను కూడా ఇదే తరహా రికవరీ చేసినప్పటికీ గత 12 నెలలుగా కొ–ఆపరేటివ్ స్టేట్ సొసైటీ బకాయిలు జమ చేయడం లేదు.

ఒంగోలు డెయిరీని అమూల్ సంస్థకు అప్పజెప్పి ఉద్యగులను బలవంత విఆర్ఎస్ తీసుకోవాలని బెదిరిస్తున్నారు. వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమయం కంటే నెల ముందుగానే ఉద్యోగులను తొలగించడం సరైంది కాదు. అమూల్ సంస్థ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల నుండి పాలను సేకరించడం లేదు. పక్కా భవనాలు, సొసైటీలో నిధులు నిల్వ ఉండి కూడా పాల ఉత్పత్తి ధరల సహకార సంఘాలు నిర్వీర్యమవుతున్నాయి. అమూల్ సంస్థ సేకరిస్తున్న పాలను ఒంగోలు పట్టణంలో విక్రయించకుండా హైదరాబాద్ తరలించడం వల్ల ఒంగోలు పట్టణ ప్రజలు ప్రయివేటు డెయిరీ పాలను కొనాల్సి వస్తుంది. ఈ అంశాలను పరిగణలోనికి తీసుకొని 1000 కోట్లపైన ఆస్తులు కలిగిన ఒంగోలు డెయిరీని గతంలోవలె నిర్వహించాలని, మూతపడిన పాలపొడి ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని, అమూల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని బయటపెట్టి ప్రకాశం జిల్లాలోని పాడి రైతులకు, పాల వినియోగదారులకు మేలు జరిగేలా ఈ డెయిరీని పునరుద్ధరించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి